723) శంకరాభరణం

ప॥ మునులతపము నదె మూలభూతి యదె। వనజాక్షుడే గతి వలసినను ॥

చ॥ నరహరినామము నాలుకనుండగ। వర మొకరి నడుగబనియేల।
చిరపుణ్యము నదె జీవరక్ష యదె। సరుగ గాచు నొకసారె నుడిగినా ॥

చ॥ మనసులోననే మాధవు డుండగ। వెనుకొని యొకచో వెదకగనేటికి।
కొనకుగొన యదే కోరెడి దదియే। తను దారక్షించు దలచినను ॥

చ॥ శ్రీవేంకటపతి చేరువ నుండగ। భావకర్మముల భ్రమయగనేటికి।
దేవుడు నతడే తెరవూ నదియే। కావలెనంటే గావకపోడు ॥